రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తిలో ఆయిల్‌పాం సాగుపై రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కశిరెడ్డి

కల్వకుర్తి, జూలై 15 : రైతులు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. కల్వకుర్తి మున్సిపాలిటీలోని రైతు సత్యనారాయణ వ్యవసాయ క్షేత్రంలోని వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పాం మొక్కలను నాటారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కశిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఉద్యానవన శాఖ అధికారులతో కలిసి ఆయిల్‌పాం మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అయిల్‌పాం పంట చాలా లాభదాయకమని, నాలుగో సంవత్సరం నుంచి 30 సంవత్సరాల వరకు రైతులకు స్థిరమైన ఆదాయం వస్తుందని చెప్పారు. ఈ పంటను ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తుందని వివరించారు. ఆయిల్‌పాం మొక్క ధర రూ.193 ఉంటే ప్రభుత్వం రాయితీతో రైతులకు కేవలం రూ.20లకే మొక్కను అందజేస్తున్నారు. బిందు సేద్య పరికరాలు ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం, సన్న, చిన్న కారు రైతులకు 90శాతం రాయితీతో ప్రభుత్వం మొక్కలను అందిస్తుందని చెప్పారు. ఐదు ఎకరాలకు పైబడి భూమి ఉన్న రైతులకు 80 శాతం రాయితీపై బిందు సేద్య పరికరాలను అందిస్తుందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ఆర్థిక సంవత్సరంలో 2800ఎకరాల్లో ఆయిల్‌పాం తోటల సాగుకు సన్నాహాలు చేస్తున్నామని జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ అధికారి చక్రపాణి తెలిపారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు 612 ఎకరాల్లో రైతులు అయిల్‌పాం తోటలు సాగు చేస్తున్నారని చక్రపాణి వివరించారు. కార్యక్రమంలో కల్వకుర్తి డివిజన్ ఉద్యావవన శాఖ అధికారి ఇమ్రాన్, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట ఉద్యానవన శాఖ అధికారులు చంద్రశేఖర్, లక్ష్మణ్, సౌమ్య, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహ ఆహ్వాన పత్రిక అందజేత

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న నేతలు

వంగూరు, జూలై 15 : మండలంలోని పొల్కంపల్లిలో ఈనెల 28వ తేదీన నిర్వహించనున్న చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను సోమవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు రజక సంఘం నేత సు రేందర్ ఆధ్వర్యంలో అందజేశారు. మండలంలోని తిప్పారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేయగా తన వంతు ప్రయత్నంగా విగ్రహ ఏర్పాటు కోసం రూ.15వేలు అందించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నేతలు మేకల కృష్ణయ్య, కాశీనాథం, రవీందర్, వెంకటయ్య పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి భూమి పూజ

అమ్రాబాద్, జూలై 15 : మండలంలోని మన్ననూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న పల్లె దవాఖాన భవనానికి ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ సోమవారం భూమిపూజ చేశారు. ఈ పల్లె దవాఖానలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ప్రజావాణికి 15ఫిర్యాదులు

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ వైభవ్‌రఘునాథ్

నాగర్‌కర్నూల్, జూలై 15: జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 15మంది ఫిర్యాదుదారులతో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఫిర్యాదులు స్వీకరించి ప్రత్యేకంగా వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు.

లొద్ది మల్లయ్య జాతరకు అనుమతి ఇవ్వాలి

ధర్నా చేస్తున్న హిందూ సంఘాల నాయకులు

అచ్చంపేట టౌన్, జూలై 15 : ఏకాదశి పర్వదినం సందర్భంగా నల్లమలలో జరిగే లొద్ది మల్లయ్య జాతరకు అనుమతి ఇవ్వాలని సోమవారం హిందూ ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో డీఎఫ్‌వో కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా అంజనీ మాత సేవా సమితి గౌరవ అధ్యక్షుడు మండికారి బాలాజీ మాట్లాడుతూ నల్లమలలో వెలసిన పురాతన ఆలయాల్లో ఒకటైన లొద్ది మల్లయ్య ఆలయానికి ఏకాదశి పర్వదినం రోజున భక్తులు హాజరై తమ మొక్కులు చెల్లించుకుంటారని, హిందువుల మనోభావాలు దెబ్బతీసేవిధంగా అటవీ శాఖ అధికారులు ఎప్పుడులేనివిధంగా అనుమతులను నిరాకరించడం దుర్మార్గమన్నారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని వెంటనే లొద్దిమల్లయ్య జాతరకు అనుమతించాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న హిందూ ధార్మిక సంఘాల నాయకులను సీఐ రవీందర్ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల కేతేపల్లి వెంకటేశ్, రంగినేని రవీందర్, శంకర్ మంగ్యానాయక్, బీజేపీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

చారకొండ, జూలై 15 : చారకొండ మండలంలోని తుర్కలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయులు స్వాతి, మంజురాణి పదోన్నతిపై వెళ్లారు. మరో ఉపాధ్యాయురాలు కవిత బదిలీపై వెళ్లినట్లు పాఠశాల హెచ్ఎం మహిపాల్‌నాయక్ చెప్పారు. సోమవారం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు పాఠశాలలో ఎంఈవో శంకర్ నాయక్, కాంప్లెక్స్ హెచ్ఎం భగవాన్‌రెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర నేత చిన్నయ్య శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పాఠశాలలో స్వీపర్‌గా 45 ఏళ్లు పని చేసిన నిరంజన్ ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. అనంతరం అదే పాఠశాలలో గతంలో చదివిన విద్యార్థులు సురేశ్, నరేశ్‌లు కలిసి పాఠశాలకు రూ.15వేలతో మైక్‌సెట్ వితరణ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, సంధ్యారాణి, యాదమ్మ, కవిత, కృష్ణయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోడేరులో..

కోడేరు, జూలై 15; మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయుడు స్వామిలు పదోన్నతి లభించడంతో ఆయా ప్రాంతాలకు బదిలీ అయ్యారు. వారి స్థానంలో ఉపాధ్యాయురాలు చంద్రకళ పాఠశాలకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించి వారిని పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయులు స్వామి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

- ఐసీడీఎస్ సీడీపీవో దమయంతి

అమ్రాబాద్, జూలై 15 : మూడు సంవత్సరాలలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ సీడీపీవో దమయంతి అన్నారు. సోమవారం పదర మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే ప్రీ ప్రైమరీ స్కూల్ కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. మూడు సంవత్సరాల లోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే
ప్రజాభవన్‌ను ముట్టడిస్తాం

- నాగర్‌కర్నూల్‌లో ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించిన అంగన్‌వాడీ టీచర్లు
- అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ మండలాల్లో నిరసనలు

నాగర్‌కర్నూల్ : ఎమ్మెల్యే ఇంటి ఎదుట ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు

నాగర్‌కర్నూల్, జూలై 15 : అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలు పరిష్కరించకుంటే ప్రజాభవన్‌ను ముట్టడిస్తామని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తమకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని, పెన్షన్ రూ.5వేలు చెల్లించాలని, జీవో 10ని రద్దు చేయాలని కోరుతూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి ఇంటిని ముట్టడించారు. ఎమ్మెల్యే లేకపోవడంతో అనుచరులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ వారంరోజులుగా తెలంగాణ వ్యాప్తంగా 65ఏండ్లు దాటిన అంగన్‌వాడీ టీచర్లను, హెల్పర్లను తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చి ఇంటికి పొమ్మని చెప్పడం వారి శ్రమను దోచుకోవడమేనన్నారు. 45 ఏండ్లుగా అంగన్‌వాడీ వ్యవస్థకు సేవలు అందించి కేవలం లక్ష రూపాయలు, 50 వేల బెనిఫిట్స్ ఇచ్చి ఇంటికి పొమ్మని చెప్పడం సరైన నిర్ణయం కాదని, ఆ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం టీచర్లకు రూ.2లక్షలు, ఆయాలకు రూ.లక్ష ఇస్తామని మాట ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అంటూ అంగన్‌వాడీలకు ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ, ఆయాల విషయంలో ఏదో ఒక నిర్ణయం తీసుకునే వరకు పోరాటం చేస్తామ ని, ఇందులో భాగంగా ఈనెల 19వ తేదీన ఛలో ప్రజాభవన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రామయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి గీత, చంద్రకళ, సుచిత్ర, రజియా, విజయలక్ష్మి, వెంకటమ్మ, సువర్ణ, వసంత, ప్రభావతి, కృష్ణవేణి, అంజనమ్మ, సుగుణమ్మ, కృష్ణవేణి, అలివేల, కౌసల్య, భారతి అనురాధ, లక్ష్మి పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటరూరల్, జూలై 15 : అంగన్‌వా డీ టీచర్లు, హెల్పర్లకు గత ప్రభుత్వం ఇచ్చిన ఒప్పందాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, వాటితో పాటు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీఐటీయూ, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సంఘాల ఆధ్వర్యంలో అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అ ధ్యక్షురాలు ఎస్.పార్వతమ్మ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం టీచర్లకు రూ.2లక్షలు, ఆయాలకు రూ.లక్ష ఇస్తామని మాట ఇవ్వడం జ రిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అంటూ అంగన్‌వాడీలకు ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ, ఆయాల విషయంలో ఏదో ఒక నిర్ణ యం తీసుకునే వరకు పోరాటం చేస్తామని, ఇందులో భాగంగా ఈనెల 19వ తేదీన ఛలో ప్రజాభవన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు దేశ్యానాయక్, నిర్మల, నాగరాజు, సయ్యద్, అంగన్‌వాడీ టీచర్లు భారతి, చంద్రకళ, పద్మ, బుచ్చమ్మ, బుషీర, రాజమ్మ, పద్మమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి, జూలై 15 : అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే తమ జీతాల పెంపుతో పాటు సమస్యలను పరిష్కరించాలని ధర్నాలో అంగన్‌వాడీ టీచర్లు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో ధర్నా చేస్తున్న నాయకులు

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, జూలై 15 : కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ అన్నారు. సోమవారం కొల్లాపూర్ పట్టణంలోని కేఎల్ఐ గెస్ట్‌హౌస్ వద్ద రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అంగన్‌వాడీలు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం మంత్రి జూపల్లి ప్రత్యేక అధికారులు కృష్ణయ్య, నాగరాజులకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

అచ్చంపేటరూరల్ : ఎమ్మెల్యే వంశీకృష్ణకు వినతి పత్రాన్ని అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

దేశిటిక్యాలలో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

ప్రజా ఫిర్యాదులకు పరిష్కారం చూపాలి

- కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, జూలై 15 : ప్రజావాణి ద్వారా వచ్చే ఫిర్యాదులకు పరిష్కారం చూపాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సీతారామారావుతో కలిసి ఆయన ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణి ఆయా శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా వెనువెంటనే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిర్యాదులను పరిష్కరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, పరిష్కారం కానివాటికి ఉన్నతాధికారులకు లేదా సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 49ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్‌తోపాటు వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

మండలంలోని దేశిటిక్యాల గ్రామ పరిధిలో పంట పొలాలను సోమవారం కలెక్టర్ సంతోష్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు నాగయ్య, రాములు, శేఖర్‌రెడ్డితో మాట్లాడి పంటల వివరాలను తెలుసుకున్నారు. రైతులకు ఎన్ని ఎకరాల పొలంలో ఏయే పంటలను సాగు చేస్తున్నారని ఆరా తీశారు. పంటలకు కావాల్సిన సాగునీటి సరఫరా, ఎరువులు, విత్తనాల పేర్ల వివరాలను కూడా కనుక్కొన్నారు. అనంతరం నాగర్‌కర్నూల్ పట్టణంలోని శ్రీనివాస ఆగ్రో, గ్రోమోర్ విత్తనాల దుకాణాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విత్తనాల, యూరియా స్టాక్ రిజిస్టర్లను రైతుల వారీగా విక్రయించిన రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్, ఏడీ రమేశ్‌బాబు, నాగర్‌కర్నూల్ మండల వ్యవసాయాధికారి నర్మద ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

తాడూరు, జూలై 15 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని ఎంగంపల్లిలో సోమవారం చోటు చేసుకున్నది. స్థానికుల వివరాల ప్రకారం మండలంలోని ఎంగంపల్లి గ్రామానికి చెందిన కోడెల మల్లేశ్ (32) తాడూరు నుంచి వస్తుండగా కల్వకుర్తి నుంచి నాగర్‌కర్నూల్ వస్తున్న కారు బైకును ఢీకొట్టగా మల్లేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం క్షతగాత్రుడిని నాగర్‌కర్నూల్ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

చికిత్స పొందుతూ..

ఉప్పునుంతల, జూలై 15 : ఉప్పునుంతలోని బీసీకాలనీకి చెందిన మందుల శ్రీకాంత్(20) ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతిచెందాడు. తెలంగాణ అమరవీరుడు బాలస్వామి ఏకైక కుమారుడు శ్రీకాంత్ మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. శ్రీకాంత్ మృతిపట్ల పలువురు రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

ఆటో బోల్తా

బిజినేపల్లి, జూలై 15: ఆటోబోల్తాపడి పలువురికి గాయాలైన ఘటన మండలంలోని వెల్గొండ గేటు సమీపంలో సోమవారం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాజిపేట మండలం బాజీపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని లొట్లోనితండాకు చెందిన లక్ష్మణ్‌నాయక్ మరికొందరు ఆటోలో తండా నుంచి వెల్గొండలో పీర్ల వద్ద కందూరు చేసేందుకు వెళ్తున్నారు. ఈక్రమంలో ఆటో వెల్గొండ గేటు సమీపంలో కిందపడడంతో ఆటోలో ఉన్న హరిత, రమణి, హార్యా, నాజీలకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108అంబులెన్స్‌లో నాగర్‌కర్నూల్ జనరల్ దవాఖానకు తరలించారు.

విద్యార్థిని అదృశ్యం

కల్వకుర్తి రూరల్, జూలై 15 : కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామానికి చెందిన జల్లెల్ల స్వాతి అదృశ్యమైనట్లు ఎస్సై మాధవరెడ్డి సోమవారం తెలిపారు. ఎల్లికల్ గ్రామానికి చెందిన మల్లేశ్ కుమార్తె స్వాతి ఈనెల 11న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోవడంతో మల్లేశ్ కుటుంబసభ్యులు బంధువుల ఇండ్లలో వెతికారు. కాగా ప్రయోజనం లేకపోవడంతో సోమవారం కల్వకుర్తి పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

వీధి కుక్కల దాడిలో

50నాటు కోళ్లు మృతి

లింగాల, జూలై 15 : మండలంలోని కోమటికుంటలో వీధి కుక్కల దాడిలో 50 నాటు కోళ్లు మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకున్నది. గ్రామస్తులు కథనం మేరకు గ్రామానికి చెందిన గడ్డిపోగుల కాశీం తన వ్యవసాయ పొలంలో షెడ్డు ఏర్పాటు చేసి నాటు కోళ్లను పెంచుతున్నాడు. ఈక్రమంలో ఉదయం కోళ్లకు దాణ వేసి ఇంటికి వచ్చాడు. కాగా ఇంటి నుంచి తిరిగి అక్కడికి వెళ్లి చూసేసరికి వీధి కుక్కలు కోళ్ల పై దాడి చేయడంతో దాదాపు 50కోళ్లు చనిపోయినట్లు బాధితుడు తెలిపాడు. వాటి విలువ దాదాపు రూ.50వేలు ఉంటుందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి వీధి కుక్కల దాడులను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మృతి చెందిన నాటు కోళ్లు

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- బీఆర్ఎస్ యువజన నాయకుడు అన్వేశ్‌గౌడ్

పోలీసుల అదుపులో నేతలు

కొల్లాపూర్, జూలై 15 : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బీఆర్ఎస్ యువజన నాయకులు అన్వేశ్‌గౌడ్ అన్నారు. నిరుద్యోగులు తలపెట్టిన ఛలో సచివాలయం కార్యక్రమాన్ని భగ్నం చేసి నిరుద్యోగులను భయభాంత్రులకు గురిచేసేందుకు పోలీసులు శనివా రం నుంచే కొల్లాపూర్ నియోజకవర్గంలో ప లు విద్యార్థి, యువజన సంఘాల నాయకుల ను అదుపులోకి తీసుకున్నారు. శనివారం మ ధ్యరాత్రి సింగోటం గ్రామంలోని బీఆర్ఎస్ యువజన నాయకుడు ఆదిరాల అన్వేశ్‌గౌడ్ ను అరెస్టు చేశారు. ఆదివారం తెల్లవారుజామున సోమశిలలో మౌలాలీ, కుడికిళ్ల గ్రామంలోని బీఆర్ఎస్వీ నాయకుడు శేఖర్, బీఎస్పీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి దాసులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకుండా నిరుద్యోగులను అరెస్టు చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపాలని చూస్తే పోరాటాల ద్వారా స్వరాష్ట్రం సాధించిన తెలంగాణ గడ్డపై సాధ్యం కాదన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట టౌన్, జూలై 15 : అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేరని విద్యార్థి యువనేత కుంభం ప్రవీణ్‌గౌడ్ అన్నారు. సోమవారం సెక్రటేరియట్ ముట్టడి భాగంగా బీఆర్ఎస్ విద్యార్థి యువ నాయకుడు కుంభం ప్రవీణ్‌గౌడ్‌ను పోలీసులు ఉదయం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నిస్తూ ఉంటే విద్యార్థులను ఎక్కడికక్కడ కట్టడి చేస్తూ ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తున్నాడన్నారు. నిరంతరం నిరుద్యోగుల పక్షాన నిరంతరం పోట్లాడుతానని ఎన్ని అడ్డంకులు ఎదురైనా విద్యార్థుల ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తామని తెలిపారు.

ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

కల్వకుర్తి రూరల్, జూలై 15 : ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియలో భాగంగా బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ నర్సింహారెడ్డికి టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, నాయకులు సోమవారం హైదరాబాద్‌లో వినతిపత్రాన్ని అందజేశారు. ఉపాధ్యాయులు బదిలీ అయినా పాత పాఠశాల హెచ్ఎంలు కొత్త ఉపాధ్యాయులు చేరే వరకు వారిని రిలీవ్ చేయడం లేదన్నారు. అలా చేయకుండా వెంటనే ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా సంఘం అధ్యక్షుడు శైలం, ప్రధాన కార్యదర్శి రవీందర్ ఉన్నారు.

పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

కల్వకుర్తి రూరల్, జూలై 15 : ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్ నాయకులు, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని బచ్‌పన్ స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ సీబీఎస్ఈ విధానానికి అనుమతి లేకున్నా సీబీఎస్ఈ సిలబస్ బోర్డుతో విద్యా సంస్థ నిర్వహిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని కల్వకుర్తి ఎంఈవో బాసునాయక్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. వెంటనే పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు సంతోష్, లక్‌పతి, అర్జున్, నితిన్, పవన్ ఉన్నారు.

ముదిరాజ్‌లను బీసీ(ఏ)లోకి మార్చాలి

బిజినేపల్లి, జూలై 15 : ముదిరాజ్‌లను బీసీ(డీ) నుంచి బీసీ(ఏ) రిజర్వేషన్‌లోకి మార్చాలని మత్స్యకారులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి అధికారులకు వినతిపత్రం అంజేశారు. కార్యక్రమంలో వెంకటస్వామి, అల్లోజీ, బంగారయ్య, బాలస్వామి, యాదయ్య, కాశన్న, శంకర్, జంగయ్య, నర్సింహ, మన్యంకొండ, శ్రీనివాసులు, శ్రీశైలం, పర్వతాలు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన వైద్య శిబిరం

పెద్దకొత్తపల్లి, జూలై 15 : మండల పరిధిలోని తీర్నాంపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చెంచు కుటుంబాలకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిత్ అనారోగ్యానికి గురైన కుటుంబాలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల వర్షాలు పడడంతో సీజనల్‌వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామన్నారు. శిబిరంలో ఏఎన్ఎంలు భాగ్యమ్మ, కవిత పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నాగర్‌కర్నూల్ : మెడల్స్ పొందిన విద్యార్థులతో మాస్టర్స్

నాగర్‌కర్నూల్/బిజినేపల్లి, జూలై 15: హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడ